కళ తప్పిన బృహత్‌వనం

- హెచ్ఎంపల్లి శివారులో ఏర్పాటు చేసిన పార్కులో ఎండుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు



పెరిగిన పిచ్చిమొక్కలు



మొక్కలు ఎండిపోవడంతో ఖాళీగా కనిపిస్తున్న హసన్‌మమ్మద్‌పల్లి శివారులోని బృహత్‌వనం

టేక్మాల్‌(మెదక్‌): పల్లె ప్రగతిలో భాగంగా ప్రభుత్వం ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని, అదేవిధంగా మండలానికి ఒక బృహత్‌ పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. కానీ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల బృహత్‌ వనాలు కళ తప్పుతున్నాయి. టేక్మాల్‌ మండలంలోని హసన్‌మమ్మద్‌పల్లి (హెచ్‌ఎంపల్లి) శివారులో బృహత్‌ పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వనంలో మొక్కలు ఎండుతున్నాయి. సరిగ్గా నీటిని పట్టకపోవడంతో బాగున్ననటువంటి మొక్కలు సైతం కుంగిపోతున్నాయి. వనంలో మొక్కల కంటే ఎక్కువగా పిచ్చి మొక్కలే పెరుగుతున్నాయి. నీటి సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో కళహీనంగా మారుతుంది.

అధికారుల పర్యవేక్షణ కరువు..

బృహత్‌ పల్లె వనాలను పర్యవేక్షించడంలో అధికారులు విఫలం చెందుతున్నారనే విమలున్నాయి. పల్లె వనాలను గ్రామాలకు సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. దీంతో వాటి వైపు కన్నెత్తి చూసేవారు లేకుండా పోయారు. పర్యవేక్షణ లోపం వాటి పాలిట శాపమైంది. పల్లెల్లో ప్రకృతి వనాలు కూడా పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు సమయపాలన పాటించకుండా కార్యాయాలనికే పరిమితం అయ్యారన్నా విమర్శలున్నాయి. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి, నా టిన మొక్కలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఉత్సవాలు

శివ్వంపేట(నర్సాపూర్‌): మండలంలోని బిక్యా పంచాయతీ పరిధిలో నల్ల పోచమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం నల్ల పోచమ్మకు నాను, బిక్యా తండావాసులు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించడంతో పాటు బండ్లను ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజ మహోత్సవంలో రాష్ట్ర మహిళ కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, నర్సాపూర్‌ మున్సిపల్‌ చైర్మన్‌ మురళీధర్‌యాదవ్‌, బీజేపీ నాయకుడు సింగాయిపల్లి గోపి, కోఆప్షన్‌ మెంబర్‌ లాయక్‌, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు రమణగౌడ్‌, బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు నవీన్‌గుప్తా, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, తండా పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కౌడిపల్లి(నర్సాపూర్‌): నల్లపోచమ్మను దర్శించుకుంటున్న సునీతారెడ్డి



చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): చాముండేశ్వరీకి కుంకుమార్చన చేస్తున్న భక్తులు



పెద్దశంకరంపేట(మెదక్‌): రామాలయంలో..

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం చిలప్‌చెడ్‌ మండలంలోని చిట్కుల్‌ శివారులో మంజీరా తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరీ అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోశారు.

కౌడిపల్లి(నర్సాపూర్‌): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవిని రాష్ట్ర మహిళా కమిషన్‌ చైర్‌పర్సన్‌ సునీతారెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. సునీతారెడ్డి నల్ల పోచమ్మ ఆలయానికి రావడంతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలకగా, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో భక్తుల రద్దీ..

ఆదివారం వివిధ జిల్లాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివ్వప్ప, రాజేష్‌ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. దీంతోపాటు ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు మంచినీరు, వసతితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్‌ అసిస్టెంట్‌ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది పర్యవేక్షించారు.

రామాలయంలో..

పెద్దశంకరంపేట(మెదక్‌): పేటలో పురాతన రామాలయం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా బాలాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆదివారం రెండో రోజు ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక హోమం అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్‌, బీఆర్‌ఎస్‌ పార్టీ మండలాధ్యక్షుడు మురళిపంతులు, కందుకూరి రవీందర్‌, ఆర్‌ఎస్‌. సంతోశ్‌, రామచంద్రాచారి, ప్రవీణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి నివాళి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

నర్సాపూర్‌: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్‌ నాయకులు ఆదివారం పట్టణంలోని ఎంపీపీ క్యాంపు కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతితో పాటు పలువురు కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో స్వచ్ఛభారత్‌



పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు

తూప్రాన్‌: మండలంలోని మల్కాపూర్‌ ఆదర్శ గ్రామంలో ప్రతీ ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్‌ కార్యక్రమాన్ని 6వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. పరిసర ప్రాంతాలను, సీసీ రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే చెట్లకు పాదులు చేశారు. గ్రామంలో ఇప్పటివరకు నిరంతరాయంగా 360 వారాలుగా స్వచ్ఛభారత్‌ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఉప సర్పంచ్‌ ఆంజనేయులు గౌడ్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్‌ ఆఫీసర్‌ సత్యం, పాలకవర్గ సభ్యులు, మేకిన్‌ యువత, పంచాయతీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుధ్య పనులు

నర్సాపూర్‌: మున్సిపాలిటీలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా పట్టణంలో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. ఆదివారం పట్టణంలోని రెండు వార్డుల్లో పారిశుధ్య పనులు, వీధి లైట్ల మరమ్మతులు, పైపు లైన్‌ పరిశీలించే పనులు చేపట్టారు. పనులను మున్సిపల్‌ కమిషనర్‌ వెంకట్‌గోపాల్‌, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ నయిమోద్దీన్‌, ఐదవ వార్డు కౌన్సిలర్‌ సురేశ్‌ పర్యవేక్షించారు.

ఉమా ధర్మలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు చేస్తున్న అనిల్‌కుమార్‌

వెల్దుర్తి(తూప్రాన్‌): మండలంలోని ధర్మారం గ్రామంలో ఉమా ధర్మలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించే ప్రతిష్ఠలో భాగంగా రెండోరోజు ప్రముఖ వేద పండితులు ప్రతాప నారాయణశర్మ ఆధ్వర్యంలో స్థాపిత దేవతా పూజలు, మూల మంత్ర హవనములు, రుద్రచండీ హవనం, పంచసూక్త ఫలాదివాసం, షోడశోపచార పూజ, మంగళ హారతి, మంత్ర పుష్పం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్‌ పార్లమెంట్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జ్‌ గాలి అనిల్‌కుమార్‌ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో సర్పంచ్‌ శంకర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు సత్యనారాయణగౌడ్‌, మహేందర్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **పేద కుటుంబాలకు చేయూత**

శివ్వంపేట(నర్సాపూర్‌): ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబానికి జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన గంట వరలక్ష్మి, నీరుడి నవన్‌ కుటుంబాలను పరామర్శించి రూ. 5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు పిట్ల సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, షఫీ తదితరులు ఉన్నారు.

◆ **ఆర్థిక సాయం**

చేగుంట(తూప్రాన్‌): గ్రామ పూజారి ఇంటి నిర్మాణానికి దాతలు రూ.73,250 ఆర్థిక సాయం ఆదివారం అందించారు. చందాయిపేట గ్రామానికి చెందిన అన్నపూర్ణమ్మ ఆమె కుమారుడు గిరిపంతులు గ్రామంలో పూజారులుగా ఉన్నారు. వీరికి సొంత ఇల్లు లేకపోవడంతో గ్రామ నాయకులు స్థలం ఇప్పించారు. ఇటీవల ఇంటి నిర్మాణం ప్రారంభం కాగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్‌ స్వర్ణలతభాగ్యరాజ్‌తో పాటు దాతలు రామ్‌మోహిత్‌, పోతాన్‌శెట్టిపల్లి రెడ్డి సంఘం నాయకులు మొత్తం 73,250 లను అన్నపూర్ణమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, సంతోష్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, పెంటారెడ్డి, రాంరెడ్డి, రాజురెడ్డి, మోహన్‌రెడ్డి, మల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సమన్‌రెడ్డి, బాపురెడ్డి, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేద్దాం**

మెదక్‌జోన్‌: రానున్న సాధారణ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేయాలని మెదక్‌ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలతో జిల్లాలో వందలాది ఎకరాల్లో పంటలు నష్టపోయినా.. ఇప్పటికీ పైసా పరిహారం ఇవ్వలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా బాధిత రైతులకు ఎకరాకు రూ. 20 వేల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్‌ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌ వెంటనే స్పందించి, కొనుగోలు కేంద్రాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

◆ **రైస్‌ మిల్లుల పరిశీలన**

చేగుంట(తూప్రాన్‌): మండలంలోని పలు గ్రామాల కొనుగోలు కేంద్రాలు రైస్‌ మిల్లులను ప్రత్యేక అధికారి మండల అధికారులు ఆదివారం సందర్శించారు. మక్కరాజీపేట ఇబ్రహీంపూర్‌ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో సమస్యలను ప్రత్యేక అధికారి జయరాజ్‌ అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ట్రాక్టర్లలో ధాన్యం తరలింపు చర్యలు ప్రారంభించారు. ఈ పరిశీలనలో తహసీల్దార్‌ లక్ష్మణ్‌బాబు, ఐకేపీ ఎపీఎం లక్ష్మీనర్సమ్మ, ఆయా గ్రామాల సీసీలు అంజ్యానాయక్‌, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

బీమా చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్‌): మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్‌ కార్యకర్త కన్నెబోయిన షేఖులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆదివారం నర్సాపూర్‌ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మృతుడి భార్య పోచమ్మకు, అలాగే మరొక బాధితురాలికి పార్టీ బీమా చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు చలం యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

56వ రోజుకు చేరిన దీక్షలు



దీక్షలో నాయకులు

రామాయంపేట(మెదక్‌): రెవెన్యూ డివిజన్‌ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు ఆదివారం నాటికి 56వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం డివిజన్‌ ప్రకటించే వరకు తాము ఆందోళన విరమించమని వారు స్పష్టం చేశారు. ఇకనైనా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో పాటు మంత్రి హరీశ్‌రావు నేరుగా సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెద్దశంకరంపేట(మెదక్‌): మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఫీక్‌ ఉన్నీసా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్‌ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని ఆమె కోరారు. ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరుకావాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దశంకరంపేట(మెదక్‌): పేటలోని మోడల్‌ స్కూల్‌ జూనియర్‌ కళాశాలలో ఇంటర్‌లో అడ్మిషన్లకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్‌ విఠల్‌నాయక్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్‌ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీలో చేరేందుకు ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న సంగమేశ్వర్‌

పెద్దశంకరంపేట(మెదక్‌): వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్‌ అన్నారు. ఆదివారం పేటలో వీఓఏలు చేపడుతున్న నిరవధిక దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ప్రభుత్వం వీఓఏలను రెగ్యులరైజ్‌ చేయాలని, వేతనాలను రూ.26 వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వీఓఏలు రాజేశ్వరి, స్వరూప, పుష్ప, విజయలక్ష్మి, రమాదేవి, శంకర్‌, నగేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

అధిక తూకంపై ఆగ్రహం



చిన్నశంకరంపేట సహకార సంఘం కార్యదర్శి రమేశ్‌ను నిలదీస్తున్న రైతులు

చిన్నశంకరంపేట(మెదక్‌): ధాన్యం తూకం వేయడంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం ఎక్కువగా తూకం వేస్తున్నారని పీఏసీఎస్‌ కార్యదర్శి రమేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 కిలోలు తూకం వేయాల్సి ఉండగా 42 కిలోలు తూకం వేస్తున్నారని వాపోయారు. రైతులతో కలిసి పట్టణ కాంగ్రెస్‌ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్‌ పీఏసీఎస్‌ కార్యదర్శిని గట్టిగా నిలదీశారు. ఈ సందర్భంగా రమేశ్‌ రైతులను సముదాయిస్తు రైస్‌ మిల్లర్స్‌ తరుగు పేరిట ఎక్కువ ధాన్యం అడుగుతున్నారని తెలిపారు. రైతులు ఒప్పుకుంటేనే ధాన్యం ఎక్కువ తూకం వేస్తున్నట్లు తెలిపారు.

అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు



యూనియన్‌ కార్డులను అందిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్‌): మండలంలోని రుక్మాపూర్‌ గ్రామంలో మండల ఆటో యూనియన్‌ జెండాను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్‌ నాయకులకు సభ్యత్వ కార్డులను అందించి, మాట్లాడుతూ... ప్రయాణికులకు మంచి సేవలను అందించాలన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరఫున సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటానని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్‌, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు వెంగళ్‌రావు, జెడ్పీటీసీ ముదాం శ్రీను, ఇబ్రహీంపూర్‌ సొసైటీ చైర్మన్‌ కొండల్‌రెడ్డి, వైస్‌ చైర్మన్‌ తానీషా, నదీమ్‌, పలువురు బీఆర్‌ఎస్‌ నాయకులు ఆటో యూనియన్‌ సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

రామాయంపేట(మెదక్‌): నార్సింగి మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన బీఆర్‌ఎస్‌ కార్యకర్త కుమ్మరి నాగరాజు కుటుంబ సభ్యులను ఆదివారం మెదక్‌ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఎంపీ వెంట నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, ఎంపీపీ, చిందం సబిత, వైస్‌ ఎంపీపీ సుజాత, బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షుడు బాబు, పట్టణాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, తౌర్యా నాయక్‌, ఇతర నాయకులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించాలి

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. ఆదివారం ఆమె మండల పరిధిలోని సోమక్కపేట్‌, అంతారం, సామ్లాతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలు, వచ్చిన లారీలు, తదితర కొనుగోలు వివరాల నివేదికను తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జూనియర్‌ అసిస్టెంట్‌ భిక్షపతి ఉన్నారు.



ధాన్యం తూకాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ

ఐకమత్యంతో ముందుకెళ్లాలి



మాట్లాడుతున్న అశోక్‌గౌడ్‌


శివ్వంపేట(నర్సాపూర్‌): గౌడ కులస్తులు ఐకమత్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్‌ అన్నారు. ఆదివారం శివ్వంపేట మండల గౌడ సంఘం సమావేశం మండలాధ్యక్షుడు రమణగౌడ్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అశోక్‌గౌడ్‌ మాట్లాడుతూ.. రాజకీయలకు అతీతంగా గౌడ సమస్యల పరిష్కారం కోసం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో రాణిస్తేనే చట్టబద్దంగా రావాల్సిన హక్కులను సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల కమిటీ

మండల గౌడ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొడకంచి రవిగౌడ్‌, ఉపాధ్యక్షుడిగా రాంచెంద్రంగౌడ్‌, శేఖర్‌గౌడ్‌, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్‌, గౌరవ అధ్యక్షుడిగా సురేశ్‌గౌడ్‌, కార్యదర్శులుగా మోహన్‌గౌడ్‌, విజయ్‌గౌడ్‌, అధికార ప్రతినిధులుగా హరిశంకర్‌గౌడ్‌, ప్రశాంత్‌గౌడ్‌తో పాటు పలువురు ఎంపిక చేపట్టారు.

‘అనాథలకు అండగా ఉంటా’

పాపన్నపేట(మెదక్‌): అనాథలకు మైనం సోషల్‌ సర్వీస్‌ ఆర్గనైజేషన్‌ అండగా ఉంటుందని ఆ సంస్థ సీఈఓ డాక్టర్‌ రోహిత్‌ అన్నారు. ఆదివారం మండలంలోని కొంపల్లి, కందిపల్లి, లింగాయపల్లి, మల్లంపేట, మొదల్లకుంట, నార్సింగి, మిన్‌పూర్‌, లక్ష్మీనగర్‌ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్‌తో మరణించిన విద్యార్థిని సాత్విక కుటుంబానికి, పలువురి బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం చేశారు. మల్లంపేటలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. మిన్‌పూర్‌లో ఇటీవల మరణించిన 15 కుటుంబాలకు ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట పాపన్నపేట మండల నాయకులు ప్రశాంత్‌రెడ్డి, బాలాగౌడ్‌, సర్పంచ్‌లు శ్రీనాథ్‌, లింగారెడ్డి, గోపాల్‌ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్న మైనంపల్లి రోహిత్‌

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కౌడిపల్లి(నర్సాపూర్‌): ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

కౌడిపల్లి(నర్సాపూర్‌): 18 ఏళ్ల తర్వాత విద్యార్థులు ఒకచోట కలిశారు. చిన్ననాటి స్నేహితులతో చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. మండలంలోని రాయిలాపూర్‌ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం కౌడిపల్లి ఉన్నత పాఠశాల 2004 – 05 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రాయిలాపూర్‌ ఉన్నత పాఠశాలలో ఆవరణలో 18 ఏళ్ల తర్వాత పూర్వవిద్యార్థులందరూ కలిశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు చంద్రకళ, పుండరీకం, సురేందర్‌, శ్రీశైలం, పెంటయ్య తదితరులను విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పుండరీకం మాట్లాడుతూ.. విద్యార్థులను మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను చేరడమే మంచి గురుదక్షిణ అని, గురువులకు ఆదే సంతోషకరమని చెప్పారు. కార్యక్రమంలో రాయిలాపూర్‌ సర్పంచ్‌ కురుమ శేఖులు, దేవులపల్లి ఎంపీటీసీ క్యాడం జ్యోతి రాజు, నిర్వాహకులు సమియోద్దీన్‌, రమేశ్‌, శ్రీనివాస్‌, కూచయ్య, వీరేశం, రవి, వేంకట్‌గౌడ్‌, సలాఓద్దీన్‌, సంధ్య, రాజు, ప్రతిభ, మమత, దాసు తదితరులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట(మెదక్‌): మండల కేంద్రంలోని జెడ్పీపాఠశాల పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో 1987– 88 పదో తరగతి చదివిన విద్యార్థులు సిల్వర్‌ జూబ్లీ వేడుకలను పాఠశాల ఆవరణలో ర్వహించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి కర్రె పోచయ్య, న్యాయవాది బాలయ్య, రామ్‌రెడ్డి, రవీందర్‌, డప్పు ఎల్లం, ఆవుసుల ప్రకాష్‌, కర్రె సత్తయ ఉన్నారు.

ఇంకుడు గుంతలతో నీటి ఆదా

మనోహరాబాద్‌(తూప్రాన్‌): ఇంకుడు గుంతలతో ప్రతి నీటి బోట్టును వృథా కానివ్వకుండా ఒడిసిపట్టవచ్చని ఎంపీపీ పురం నవనీత అన్నారు. ఆదివారం మండలంలోని కూచారం గ్రామంలో 4 కమ్యూనిటీ సోక్‌ఫీట్‌(ఇంకుడుగుంత) పనులను ప్రారంభించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్‌ పనుల్లో భాగంగా గ్రామంలో శ్రమదానం నిర్వహించారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి, ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, సర్పంచ్‌ జక్కిడి నరేందర్‌రెడ్డి, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి యాదగిరి, ఈజీఎస్‌ ఏపీఓ ఆదినారాయణ, నాయకులు శివశంకర్‌, వీరేష్‌గౌడ్‌, సురేశ్‌, వార్డు సభ్యులు మహేశ్‌యాదవ్‌, హరి, నేచర్‌ ఐకాన్‌యూత్‌ సభ్యులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ నవనీత